
GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
గురువారం 10-09-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# ఖాజాగూడలోని ఆ నిర్మాణం వెనుక ఉన్న బిల్డర్/డెవలపర్ ఎవరు..?



## కన్నెత్తి చూడని జీహెచ్ఎంసి, రెవిన్యూ అధికారులు..!

- ఖాజాగూడ 27/1లో ప్రభుత్వ భూమిలోని
- కామర్షియల్ బిల్డింగ్ కనిపించడం లేదా..? అధికారుల మౌనం వెనుక మర్మమేంటి..?
- మా వెనుక పెద్దోళ్లున్నారు.. మమ్మల్ని ఎవరూ ఏమీ చెయ్యలేరు
- అసలు ఆ బిల్డింగ్ వెనుక ఉన్న 'పెద్ద బిల్డర్' ఎవరు..?
- నకిలీ పత్రాలు సృష్టించడానికి సహకరించి అధికారులు ఏవరు..?
- తదుపరి కథనంలో మరిన్ని ఆధారాలతో మీ ముందుకు...

ఖాజాగూడ సర్వే నంబర్ 27/1 వ్యవహారంపై వరుస కథనాలు వెలువడుతున్నా.. సంబంధిత నవీజ అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడకపోవడంపై తీవ్ర ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఒకవైపు భూమి హక్కులు, రెవెన్యూ రికార్డులు, ా=ా, సేల్ డీడ్లు, అగ్రిమెంట్లు, కోర్టు ఉత్తర్వుల ప్రామాణికతపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు అదే ప్రాంతంలో భారీ నిర్మాణం కొనసాగుతున్నా.. సంబంధిత అధికారులు స్పందించకపోవడం చర్చనీయాంశంగా మారింది.

క్రైమ్ మిర్రర్, తెలంగాణ స్టేట్ బ్యూరో:

2లో

నిఘా వ్యవస్థ నిద్రిస్తే.... క్రైమ్ మిర్రర్ కాపుకస్తుంది...

ఆ నిర్మాణం వెనుక ఉన్న బిల్డర్/డెవలపర్ ఎవరు..?

ఖాజాగూడ 27/1లో ఇంకా ఎన్ని పత్రాలు వెలుగులోకి రానున్నాయి..?

తదుపరి కథనంలో మరిన్ని ఆధారాలతో మీ ముందుకు...

## రేవంత్ రెడ్డిది హిట్లర్ తరహా నియంతృత్వ పాలన

- ముఖ్యమంత్రిని తక్షణమే భర్తరఫ్ చేయాలి
- అడుగడుగున ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతారనే భయంతోనే బిఆర్ఎస్ పార్టీ శాసనసభ్యులను సభ నుంచి సస్పెండ్ చేయడం అప్రజాస్వామికం
- ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ప్రభుత్వాన్ని బిఆర్ఎస్ పార్టీ ఎండగడుతూనే ఉంటుంది
- కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

8లో

## మహిళా పోలీసుల అవమానంపై పద్మా రెడ్డి ఫైర్

సభాపతి గౌరవాన్ని కాపాడటం ప్రతి ఎమ్మెల్యే బాధ్యత..

బీఆర్ఎస్ సభ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి

2లో



# ఖాజాగూడ లోని ఆ నిర్మాణం వెనుక ఉన్న బిల్డర్/డెవలపర్ ఎవరు..?

(మొదటి పేజీ తరువాయి)

**బిల్డింగ్ కనిపించడం లేదా..?**

ప్రజలకు కనిపిస్తున్న భారీ నిర్మాణం GHMC అధికారులకు మాత్రం కనిపించడం లేదా..? నిర్మాణానికి అనుమతులు ఉన్నాయా..? ఉంటే ఏ ఫైల్ నంబర్‌పై అనుమతి ఇచ్చారు..? ఏ పత్రాలను పరిశీలించారు..? భూమి స్వభావంపై రెవెన్యూ శాఖ నుంచి నివేదిక తీసుకున్నారా..? ప్రభుత్వ భూమి అని రెవెన్యూ రికార్డుల్లో ఉంటే.. అదే భూమిపై నిర్మాణానికి సంబంధించిన అనుమతుల ప్రక్రియ ఎలా ముందుకు వెళ్లిందన్నది ఇప్పుడు కీలక ప్రశ్న.

**మా వెనుక పెద్దోళ్లున్నారు.. మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరు..?**

భూ వ్యవహారంతో సంబంధం ఉన్న కొందరు వ్యక్తులు “మా వెనుక ఎవరు ఉన్నారో మీకు తెలియదు.. మీరు ఏమీ చేయలేరు” అంటూ చెప్పుకుంటూ తిరుగుతున్నారనే ఆరోపణలు స్థానికంగా వినిపిస్తున్నాయి.

**అయితే ఈ మాటల వెనుక నిజమెంత..?**

ఎవరైనా అధికారుల అండ ఉందని చెప్పుకుంటున్నారా..? లేక తమ ప్రభావాన్ని చూపించేందుకు అలా ప్రచారం చేసుకుంటున్నారా..? ఇది నిజమైతే.. ఆ ‘పెద్దలెవరు’ అనేది బయటకు రావాల్సిన అవసరం ఉంది.



**రేపటి ప్రశ్నలు.. అధికారుల సమాధానాలు ఎప్పుడు?**

27/1 భూమిపై నిర్మాణానికి అనుమతి ఉందా..?, ఉంటే ఎవరు ఇచ్చారు..?, ఏ పత్రాల ఆధారంగా ఇచ్చారు..?, నాలా ప్రక్రియలో ఎవరు పరిశీలించారు..?, సేల్ డీడ్లను ఎవరు ధృవీకరించారు..?, కోర్టు ఆర్డర్ల అసలు రికార్డులను పరిశీలించారా..?, నిర్మాణం వెనుక ఉన్న బిల్డర్/డెవలపర్ ఎవరు..?, అధికారుల మౌనానికి కారణమేంటి..?, ఈ వ్యవహారంపై స్వతంత్ర విచారణకు +ఎవీజ రెవిన్యూ అధికారులు సిద్ధమేనా..?

**అసలు బిల్డింగ్ వెనుక ఉన్న పెద్ద బిల్డర్ ఎవరు..?**

ఇంత వివాదాస్పదంగా మారిన భూమిపై భారీ నిర్మాణం చేపట్టడానికి ముందుకు వచ్చిన వ్యక్తులు ఎవరు..? ఆ నిర్మాణం వెనుక ఉన్న బిల్డర్/డెవలపర్ ఎవరు.. అతనికి ఉన్న రాజకీయ, అధికార, వ్యాపార సంబంధాలపై వస్తున్న ప్రచారంలో వాస్తవమెంత..?


“ఆ బిల్డర్‌కు అధికారులు సైతం సలాం కొడతారు” అంటూ కొందరు చెప్పుకుంటున్న మాటల్లో నిజం ఎంత..? అది కేవలం ప్రచారమా..? లేక అధికారుల వ్యవహారశైలే ఆ అనుమానాలకు బలం చేకూరుస్తోందా..? ఇది తేల్చాల్సింది రికార్డులు కాదు... అధికారులు

**పత్రాలు నిజమైతే.. విచారణకు భయమెందుకు..?**

సేల్ డీడ్లు, అగ్రిమెంట్లు, నాలా పత్రాలు, కోర్టు ఆర్డర్ల విషయంలో ఎలాంటి అక్రమం లేదని సంబంధిత వ్యక్తులు భావిస్తే.. వాటి ప్రామాణికతను అధికారికంగా ధృవీకరించేందుకు ముందుకు రావాలి. ముఖ్యంగా కోర్టు ఆర్డర్ల అసలు రికార్డులు, సేల్ డీడ్ల రిజిస్ట్రేషన్ వివరాలు, లింక్ డాక్యుమెంట్లు, రెవెన్యూ రికార్డులు పరస్పరం సరిపోలుతున్నాయా అన్నది పరిశీలించాలి.

**అధికారుల మౌనం వెనుక మర్మమేంటి..?**

ఒక నిర్మాణం నిబంధనలకు అనుగుణంగా ఉంటే అధికారులు “అన్ని అనుమతులు ఉన్నాయి” అని చెప్పాలి. అనుమతులు లేకపోతే చర్యలు తీసుకోవాలి. భూమి ప్రభుత్వ భూమి కాదంటే సంబంధిత రికార్డులు చూపించాలి. భూమి ప్రభుత్వ భూమే అయితే.. అక్కడ నిర్మాణం ఎలా కొనసాగుతోందో ప్రజలకు వివరించాలి. కానీ ఇవేవీ చేయకుండా మౌనం వహిస్తేనే అనుమానాలు మరింత బలపడుతున్నాయి.



Doc No 5245/2024

भारतीय गैर न्यायिक

एक सौ रुपये Rs. 100

रु. 100 ONE HUNDRED RUPEES

भारत INDIA

INDIA NON JUDICIAL

తెలంగాణ तेलंगाना TELANGANA

Date 08/02/2020

Y 447197

B. HEMANTH KUMAR REDDY
LICENCED STAMP VENDOR
LIC. No. 15-10-052/2019
Plot No. 97, Khanammet, Kondapur,
Serilingampally Mandal,
RANGA REDDY DIST.
PHONE No: 9398879802

SALE DEED

This Deed of Sale, hereinafter be referred as Sale Deed is made and executed on this 16th day of March 2020 at Hyderabad, by

1. Sri. Dundigalla Ashok, s/o. (late) D.Mysaiah, aged about 55 years, Occupation: Employee,
2. Sri. D. Yadgiri, s/o. D. Ashok, aged about 29 years, Ocupation: Service,
3. Sri. D. Rajesh, s/o. D. Ashok, aged about 25 years, Ocupation: Service,
4. Sri. D. Naresh, s/o. D. Ashok, aged about 29 years, Ocupation: Service

All are residing at H.No.3-103, H.S.Darga, Serilingampally Mandal, Ranga Reddy District

Hereinafter referred to as Vendorswhich term, unless be repugnant to the context thereof, shall mean and include their respective legal heirs, legal representatives, successors, executors, administrators of FIRST PART;

Represented by their Irrevocable General Power of Attorney Holder, Sri. D.Shiva Shanker, s/o. D. Jangaiah, Aadhaar No. 4049 7145 1186, IT PAN: ______, aged about 32 years, Hindu, Occupation: Business, resident of H.No.1-13/2, Khajaguda Village, Serilingampally Mandal, Ranga Reddy District, Hyderabad, Telangana State, by virtue of Registered GPA No.6910/2015, registered on the file of the SRO, Ranga Reddy.

**“బిల్డర్ ఎంత పెద్దవాడైనా.. చట్టం కంటే పెద్దవాడా?”**

ప్రభుత్వ భూమి పరిరక్షణ విషయంలో అధికారులు తీసుకునే చర్యలే ఇప్పుడు కీలకం. అధికారుల మౌనం భూ వ్యవహారంపై వస్తున్న అనుమానాలను తొలగించడం లేదు.. మరింత పెంచుతోంది. ఖాజాగూడ 27/1లో అసలు బిల్డర్ ఎవరు..? ఆయన వెనుక ఎవరి అండ ఉంది..? అధికారుల మౌనం వెనుక అసలు మర్మమేంటి..? సమాధానాలు చెప్పాల్సింది ఎవరు..?

# మహిళా పోలీసుల అవమానంపై పద్మా రెడ్డి ఫైర్

**సభాపతి గౌరవాన్ని కాపాడటం ప్రతి ఎమ్మెల్యే బాధ్యత..**

**బీఆర్ఎస్ సభ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి**

**హైదరాబాద్, సెప్టెంబర్ 09 క్రైమ్ మిర్రర్ :** శాసనసభ సమావేశాల సందర్భంగా విధి నిర్వహణలో ఉన్న మహిళా పోలీసుల పట్ల బీఆర్ఎస్‌కు చెందిన కొందరు నాయకులు, సభ్యులు వ్యవహరించిన తీరుపై కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి తీవ్ర ఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా పోలీసుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా వ్యవహరించడం సభ్యసమాజానికే సిగ్గుచేటని ఆమె అన్నారు. “ఒక మహిళగా, ఒక ప్రజాప్రతినిధిగా ఈ అంశంపై సభలో మాట్లాడాల్సి రావడం బాధాకరం. శాసనసభ చరిత్రలో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోకూడదు” అని పద్మావతి రెడ్డి పేర్కొన్నారు. శాసనసభ ప్రాంగణంలో విధులు నిర్వహించే పోలీసు సిబ్బంది నియామకం పోలీసు శాఖ పరిధిలోని అంశమని, తమకు అప్పగించిన బాధ్యతలను నిర్వర్తిస్తున్న మహిళా పోలీసులను ప్రశ్నించడం, వారిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సమర్థనీయం కాదన్నారు. నినాదాలు, అక్షరాలతో కూడిన టీషర్టులు సభా నియమాల ప్రకారం ప్లకార్డులుగా పరిగణించబడతాయని, ఈ నిబంధనలు తెలిసినప్పటికీ ఉద్దేశపూర్వకంగా సభా కార్యక్రమాలకు ఆటంకం కలిగించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. విధుల్లో ఉన్న మహిళా కానిస్టేబుళ్ల పట్ల జరిగిన అనుచిత ప్రవర్తన తనను తీవ్రంగా కలచివేసిందని ఆమె అన్నారు. “విధి నిర్వహణకు వచ్చిన మహిళా పోలీసు సిబ్బందికి ఇలాంటి పరిస్థితి ఎదురుకావడం బాధాకరం. ఇది మన సంస్కృతికి, ప్రజాప్రతినిధుల బాధ్యతాయుత ప్రవర్తనకు విరుద్ధం. మహిళా పోలీసు సిబ్బందికి ప్రజాప్రతినిధుల తరఫున క్షమాపణలు చెబుతున్నాను” అని తెలిపారు. ఈ ఘటనపై మహిళా ఎమ్మెల్యేలంతా కలిసి మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్లు పద్మావతి రెడ్డి వెల్లడించారు. యూనిఫాంలో విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీసుల గౌరవానికి భంగం కలిగించే చర్యలను తీవ్రంగా పరిగణించాల్సిన అవసరం ఉందన్నారు. ఇది కొందరు మహిళా పోలీసులకు సంబంధించిన అంశం మాత్రమే కాదని, పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తున్న మహిళా సిబ్బంది ఆత్మగౌరవానికి సంబంధించిన విషయమని స్పష్టం చేశారు. సభాపతి పీఠం గౌరవం కాపాడాలి శాసనసభలో ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టిన ప్రతి సభ్యుడికి సభాపతి పీఠం గౌరవాన్ని కాపాడే నైతిక బాధ్యత ఉందని పద్మావతి రెడ్డి అన్నారు. సభాపతిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం మొత్తం శాసనసభ ప్రతిష్ఠను దెబ్బతీసే చర్యగా అభివర్ణించారు. సభాపతి గౌరవం ఒక వ్యక్తికి సంబంధించినది కాదు.. అది మొత్తం శాసనసభ గౌరవం. సభలో ఉన్న ప్రతి సభ్యుడు పార్టీలకు అతీతంగా ఆ గౌరవాన్ని కాపాడాలి” అని ఆమె అన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు, మహిళా ప్రజాప్రతినిధులు, సభాపతిపై అనుచిత వ్యాఖ్యలను మైక్‌లో రికార్డు కాలేదనే కారణంతో ఉపేక్షించకూడదని కోరారు. ఇలాంటి వ్యాఖ్యలపై తగిన చర్యలు తీసుకోకపోతే సభా మర్యాదలకు మరింత భంగం కలిగే అవకాశం ఉందన్నారు. “ప్రజాస్వామ్యం మాట్లాడే స్వేచ్ఛను కల్పిస్తుంది.. కానీ మహిళలను అవమానించే హక్కును ఇవ్వదు. విమర్శించే అవకాశం ఉంటుంది.. కానీ సభాపతి పీఠాన్ని కించపరిచే హక్కు ఎవరికీ లేదు. ప్రజాస్వామ్య విలువలు, సభా మర్యాదలు, మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత” అని పద్మావతి రెడ్డి స్పష్టం చేశారు. మహిళా పోలీసుల పట్ల అనుచితంగా ప్రవర్తించిన వారితో పాటు సభాపతి, మహిళా ప్రజాప్రతినిధులు, ముఖ్యమంత్రి, మంత్రులపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన సభ్యులపై కూడా నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె సభాపతిని కోరారు.



## శివాలయానికి మకర తోరణం అందజేత

**పానుగంటి శ్రీనివాస్ గౌడ్ రమాదేవి**

**మునుగోడు సెప్టెంబర్ 09 :** మునుగోడు మండల కేంద్రంలోని శ్రీ ప్రాచీన శివరామక్షేత్రాలయంలో అమ్మవారు విగ్రహానికి హైదరాబాద్ కు చెందిన పానుగంటి శ్రీనివాస్ గౌడ్ రమాదేవి దంపతులు 22 వేల రూపాయలతో చేయించిన మకరతోరణం బుధవారం రోజు మాస కళ్యాణోత్సవంలో పాల్గోని ఆలయానికి సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్,గ్రామస్థుల సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ దంపతులను శాలువాతో సన్మానించి అభినందించారు..ఆలయ ప్రధాన అర్చకులు కొండోజు నవీన్ కుమార్ శిష్యబృందం ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా సౌకర్యమే లక్ష్యంగా ఎంజేఆర్ మరో ముందడుగు

**ఊరుకొండలో సొంత నిధులతో రెండు బస్‌షెల్టర్ల నిర్మాణానికి భూమిపూజ**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (ఊర్కొండ):** ప్రజా సౌకర్యాల కల్పనకు తనవంతు సహకారం అందించాలనే ఉద్దేశంతో బీజేపీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్ధన్‌రెడ్డి (ఎంజేఆర్) మరో సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఊరుకొండ మండల కేంద్రంలో ప్రయాణికుల సౌకర్యార్థం సొంత నిధులతో రెండు బస్‌షెల్టర్ల నిర్మాణానికి బుధవారం భూమిపూజ నిర్వహించారు. కోదాడ--రాయచూర్ 167వ జాతీయ రహదారిపై ఊరుకొండ స్టేజీకి ఇరువైపులా సుమారు 150 అడుగుల దూరంలో ఈ రెండు బస్‌షెల్టర్లను నిర్మించనున్నారు. ఊరుకొండ సర్పంచ్ మ్యకల మంజుల శ్రీనివాసులుతో కలిసి ముచ్చర్ల జనార్ధన్‌రెడ్డి భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంజేఆర్ మాట్లాడుతూ.. గ్రామ ప్రజలు, నిత్యం రాకపోకలు సాగించే ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని బస్‌షెల్టర్ల నిర్మాణానికి ముందుకొచ్చినట్లు తెలిపారు. ఎండ, వర్షం సమయంలో బస్సుల కోసం వేచి ఉండే ప్రయాణికులకు ఇవి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో భాగంగా ఎంజేఆర్ తన సొంత నిధులతో బస్‌షెల్టర్ల నిర్మాణానికి ముందుకు రావడం పట్ల స్థానికులు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ప్రజా అవసరాలను గుర్తించి సేవా కార్యక్రమాలు చేపడుతున్న ఎంజేఆర్‌ను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, లక్ష్మణ్‌కుమార్ గౌడ్, కొమ్ము శ్రీను, సందీప్‌కుమార్, రామకృష్ణ, శ్రీశైలం, కొండం సురేష్, ఆంజనేయులు, కిట్టు, అరుణ్, కృష్ణయ్య, హరీష్, నవీన్, తేజ, మాధవులు, చంద్రయ్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# రాంపూర్ గ్రామసభలో కీలక నిర్ణయాలు

- అర్హులైన ప్రతి ఓటు పదిలంగా ఉండాలి..
- శిథిల భవనాల తొలగింపునకు ఆదేశాలు

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి(తలకొండపల్లి):** గ్రామ సర్పంచ్, కార్యదర్శి ఆధ్వర్యంలో రాంపూర్ గ్రామంలో బుధవారం ఎస్ ఐ ఆర్, ఉపాధి హామీ పథకంపై గ్రామసభ నిర్వహించారు. గ్రామసభకు ముఖ్య అతిథులుగా తహసీల్దార్ రమేష్, ఎంఆర్ఓ, ఎంపీడీఓ కార్యాలయ అధికారులు హాజరై గ్రామంలోని పలు సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలుపై సమీక్షించారు. ఈ సందర్భంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరి ఓటు పదిలంగా ఉండేలా బీ ఎల్ ఓ లు, గ్రామ పెద్దలు సమన్వయంతో పనిచేయాలని అధికారులు సూచించారు. అర్హులైన ఓటర్ల పేర్లు ఎలాంటి కారణాలతోనూ ఓటరు జాబితా నుంచి తొలగిపోకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఇతర గ్రామాలతో పోలిస్తే రాంపూర్‌లో ఓటర్లకు సంబంధించిన ప్రక్రియలో మంచి ఫలితాలు సాధించారని సర్పంచ్, బీ ఎల్ ఓ లను అధికారులు అభినందించారు. అనంతరం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాల భవనాలను అధికారులు పరిశీలించారు. భవనాలు పూర్తిగా శిథిలావస్థకు చేరినట్లు గుర్తించిన అధికారులు విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని వాటిని త్వరితగతిన తొలగించే చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విషపురుగులు, ఇతర ప్రమాదాల బారిన విద్యార్థులు పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులను ఎంఆర్ఓ



రమేష్, గ్రామ సర్పంచ్, పాలకవర్గ సభ్యుల చేతుల మీదుగా అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో రాంపూర్ గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల--శ్రీశైలం యాదవ్, ఎంఆర్ఓ రమేష్, ఉపసర్పంచ్ సప్పిడి ఆంజనేయులు, కార్యదర్శి రవీందర్, ఆర్ఐ శ్రీకాంత్, జీపీఓ శ్రీశైలం, ఎంఆర్ఓ కార్యాలయ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్ నరసింహ, ఎంపీడీఓ కార్యాలయ బృందం, వార్డు సభ్యులు సునీత--కృష్ణయ్య, లాలమ్మ--జంగయ్య, తిక్కల జంగయ్య, కాకి రాము, పెరుమళ్ల నరేష్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ఉపసర్పంచులు, మాజీ వార్డు సభ్యులు, అంగన్‌వాడీ టీచర్ లక్ష్మీదేవి, ఏఎన్ఎం రేవతి, ఆశావర్కర్ జంగమ్మ, గ్రామ యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో విద్యార్థుల సమగ్ర వికాసం

**70వ ఎస్ జి ఎఫ్ మండల స్థాయి టోర్నమెంట్ కమ్ సెలక్షన్స్‌కు శ్రీకారం**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (తలకొండపల్లి):** విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారి సమగ్ర అభివృద్ధికి బాటలు వేయవచ్చని తలకొండపల్లి సర్పంచ్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు కటికెల శేఖర్ యాదవ్ అన్నారు. తలకొండపల్లి మండల స్థాయిలో నిర్వహిస్తున్న 70వ ఎస్ జి ఎఫ్ టోర్నమెంట్ కమ్ సెలక్షన్స్ క్రీడా పోటీలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి కటికెల శేఖర్ యాదవ్ మాట్లాడుతూ.. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలికి దోహదం చేస్తాయని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు మండల స్థాయి పోటీలు ఎంతో కీలకమని పేర్కొన్నారు. విద్యార్థులు గెలుపు, ఓటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడా స్ఫూర్తితో పోటీల్లో పాల్గొనాలని సూచించారు. ప్రతిభను ప్రదర్శించి ఉన్నత స్థాయి పోటీలకు ఎంపికై మండలానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచే విద్యార్థులను



ప్రోత్సహించేందుకు తన వంతు సహకారం అందించడంతో పాటు అవసరమైన అవకాశాల కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. క్రీడా మైదానం విద్యార్థులకు కేవలం పోటీ వేదిక మాత్రమే కాదని.. జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనేలా తీర్చిదిద్దే వేదిక అని ఆయన అన్నారు. ప్రతి విద్యార్థి చదువుతో పాటు కనీసం ఒక క్రీడలోనైనా ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నూకం కోటేశ్వర్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ పెరుమాళ్ల లలిత--జ్యోతయ్య, జంగారెడ్డిపల్లి సర్పంచ్ పస్సుల మల్లేష్, వార్డు సభ్యులు పెరుమాళ్ల జంగయ్య, పోతుగంటి కుమార్, తుమ్మ నర్సింహ, కటికెల లింగం యాదవ్, దుగ్గాపురం రవి, అశ్వ బాలరాజ్, పెరుమాళ్ల రాములు, పెరుమాళ్ల వాసు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# బడంగ్‌పేట్ సర్కిల్ కార్యాలయంలో కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :**బడంగ్‌పేట్ సర్కిల్ కార్యాలయంలో ప్రముఖ ప్రజాకవి శ్రీ కాళోజీ నారాయణరావు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య మరియు కార్యాలయ అధికారులు, సిబ్బంది కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కాళోజీ నారాయణరావు తన సాహిత్యం, రచనలు మరియు ప్రజా ఉద్యమాల ద్వారా సమాజంలో చైతన్యం తీసుకువచ్చారని, ప్రజల సమస్యలను తన రచనల ద్వారా బలంగా వినిపించిన మహోన్నత కవిగా ఆయన చిరస్మరణీయులని ఈ సందర్భంగా



స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్ సర్కిల్-16 అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం

- అనిత ఇందిరమ్మ ఇంటికి గృహప్రవేశం చేసిన సబ్ కలెక్టర్, జిల్లా కలెక్టర్
- అర్హులైన ప్రతి కుటుంబానికి పథకం ప్రయోజనం అందేలా చర్యలు
- జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాల సొంతింటి కల సాకారం అర్హులైన లబ్ధిదారులు సహకారం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని చెన్నారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పరిశీలనలో భాగంగా అచ్చంపేట సబ్ కలెక్టర్ సలోని చాబ్రా తో కలిసి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ పర్యటించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారురాలు అనిత తనకు మంజూరైన ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకొని బుధవారం గృహప్రవేశం చేసిన సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, అచ్చంపేట సబ్ కలెక్టర్ సలోని చాబ్రాతో కలిసి నూతన గృహాన్ని సందర్శించారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారురాలు అనిత ఆమె భర్త రాజుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ మాట్లాడుతూ...., ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు సొంత ఇంటిని అందించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడు పథకం ద్వారా లబ్ధి పొందేలా అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని, మంజూరైన ఇళ్ల నిర్మాణాలు నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత ప్రణాళిక ప్రకారం వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇంటి నిర్మాణం పూర్తి చేసుకొని గృహప్రవేశం చేసుకున్న అనిత కుటుంబాన్ని కలెక్టర్ అభినందించారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకొని సొంతింటి కలను సాకారం చేసుకోవడం అభినందనీయమని, గ్రామీణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిని అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని, లబ్ధిదారులకు అవసరమైన సహకారం అందిస్తూ నిర్మాణాలు త్వరితగతిన పూర్తయ్యేలా సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట ఎమ్మార్వో సైదులు, ఎంపీడీవో, చెన్నారం సర్పంచ్ ప్రేమలత, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ భాష,యాస కోసం కాళోజీ చేసిన కృషి చిరస్మరణీయం.

**అన్యాయాన్ని ప్రశ్నిస్తూ తన కలం ద్వారా ప్రపంచానికి చాటిన మహనీయుడు కాళోజీ.**

**తెలంగాణ ప్రజాశక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు - దొడ్ల వెంకట్**




**సదాశివపేట, క్రైమ్ మిర్రర్:-** తెలంగాణ ప్రజాశక్తి పార్టీ కార్యాలయంలో కాళోజీ నారాయణ రావు జయంతిని పురస్కరించుకుని కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దొడ్ల వెంకట్ మాట్లాడుతూ.... కాళోజీ నారాయణ రావు యావత్ తెలంగాణ సమాజానికి చేసిన సేవ అమోఘమని,తన రచనలతో,తెలంగాణ యాసతో,అనేక వ్యాసాలు రాసి తెలంగాణ అస్తిత్వాన్ని యావత్ ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు కాళోజీ అని కొనియాడారు. ఆయన జయంతిని ప్రతియేటా తెలంగాణ భాష దినోత్సవంగా జరుపుకుంటారు. ఆయనకు వచ్చిన బిరుదులు ప్రజాకవి,పద్మవిభూషణ్ లతో సత్కరించారు. ఆయన యొక్క నినాదం నా గొడవకి కాదు అందరి గొడవకి కవిత్వం. ఆయన తెలుగు,మరాఠీ, హిందీ,ఉర్దూ భాషల్లో పండితుడు. ఆయన చేసినటువంటి ఉద్యమాలు అనేకం నిజాం వ్యతిరేక ఉద్యమం,ఆర్యసమాజ్ ఉద్యమం,తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం,హైదరాబాద్ రాష్ట్ర లైబ్రరీ ఉద్యమం అంతే కాకుండా తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసే కవిత్వాలు ఎన్ని రాశారని ఆయన అన్నారు. కాళోజీ ఎప్పుడూ పదవులకోసం పాకులాడలేదని,1950 లో వరంగల్ నుంచి పోటీ చేసి ఓడిపోయాడని తర్వాత రాజకీయాల్లోకి రాలేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజాశక్తి పార్టీ పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్,రజక సంఘం జిల్లా నాయకులు పంచలింగా రాజు,పార్టీ జిల్లా నాయకులు నవీన్,తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి జాతరలో భక్తుల సందడి

**బోనాలతో తరలివచ్చిన మహిళలు.. గ్రామాల్లో ఘనంగా పండుగ వేడుకలు**



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** అమ్మవారి ఆశీస్సులు తమ గ్రామాలపై ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ వెల్దండ మండలంలోని నాలుగు గ్రామాల ప్రజలు ఆదివారం బోనాల పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వెల్దండ మండల కేంద్రంతో పాటు కుప్పగండ్ల, పెద్దాపూర్, బొల్లంపల్లి గ్రామాల్లో జరిగిన అమ్మవారి జాతరకు భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. ఆయా గ్రామాల సర్పంచులు మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, రమేష్ ముదిరాజ్, కేశమల్ల అనూష కృష్ణ, సత్తూరి ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో బోనాల వేడుకలు వైభవంగా జరిగాయి. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో బోనాలను నెత్తిన పెట్టుకుని అమ్మవారి ఆలయాలకు చేరుకున్నారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి అమ్మవారికి బోనాలు సమర్పించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామాల్లో ఎటుచూసినా భక్తుల సందడి, మహిళల బోనాల ఊరేగింపులతో పండుగ వాతావరణం నెలకొంది. అమ్మవారి జాతర సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. ఈ వేడుకల్లో ఆయా గ్రామాల ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, మహిళలు, యువత, భక్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# పవర్ బోర్ కు మరమ్మతులు చేయించాలని జల మండలి జి ఏం కి వినతి: మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్



**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి :** ఓల్డ్ మల్కాజ్గిరి, హనుమాన్ వ్యాయామశాల వద్ద గత వారం రోజులు గా పవర్ బోర్ పనిచేయకపోవడం వల్ల వాటర్ వర్క్స్ డీ.జీ.ఎం బ్రహ్మ రెడ్డి కి తెలపడం తో వారి సిబ్బంది తో మరమత్తులు చేయిస్తుండగా బోర్ మోటార్ మధ్యలో ఇరుక్కుపోవడం జరిగింది. విషయం జీ ఎం సునీల్ కి తెలిపి బోర్ మోటార్ ని తొరగా మరమ్మతులు చేయించి కాలనీవాసులకు నీటి బోరును అందుబాటులోకి తీసుకురావాలని మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ జి ఏం కి తెలిపారు. జీ ఎం సానుకూలంగా స్పందించి అతి త్వరలో అందుబాటు లోకి తెస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో కాలనీ వాసులు బాబయ్య గౌడ్,పండు యాదవ్ పాల్గొన్నారు.

# మార్చాలలో కాంగ్రెస్‌కు కొత్త సారథి.. అధ్యక్షుడిగా తలసాని వెంకట చల్మారెడ్డి

**ఏకగ్రీవంగా ఎన్నిక.. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్న చల్మారెడ్డి**



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశానికి కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితి విజయ్ కుమార్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బెక్కెర బాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మాజీ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు శేషి రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో నాయకులు, కార్యకర్తల సమక్షంలో తలసాని వెంకట చల్మారెడ్డిని మార్చాల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడికి పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. నూతన అధ్యక్షుడు తలసాని వెంకట చల్మారెడ్డి మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో పార్టీ బాధ్యతలు అప్పగించిన నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, గ్రామంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీకి మరింత ఆదరణ తీసుకురావడానికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని నాయకులు సూచించారు. నూతన కమిటీ ఆధ్వర్యంలో పార్టీ కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ హరిదాసు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ నిజామోద్దీన్, తలసాని లక్ష్మారెడ్డి, సుధాకర్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కాళోజీకి ఘన నివాళి

**రామకృష్ణాపూర్, సెప్టెంబరు 9( క్రైమ్ మిర్రర్):** ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని క్యాతనపల్లి పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో బుధవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ నారాయణరావు చిత్రపటానికి చైర్‌పర్సన్ గొడిశెల సంధ్యారాణి, కమిషనర్ ఎస్. మురళీకృష్ణ పూలమాలలు వేసి నివాళు లర్పించారు.తెలంగాణ సమాజం పట్ల కాళోజీ నారాయణరావు చేసిన సేవలను, ప్రజా సమస్యలపై ఆయన సాగించిన పోరాటాన్ని ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో కాళోజీ రచనలు, ఆయన ఆశయాలు ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిల్ సభ్యులు, పురపాలక సంఘ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రచనల ద్వారా సామాజిక చైతన్యం చాటి చెప్పిన మహనీయుడు కాళోజి



**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో తెలంగాణ భాషా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అధికారులు,కార్యాలయ సిబ్బంది పాల్గొని కాళోజి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వి.సునీత మాట్లాడుతూ తెలంగాణ ప్రజల జీవన విధానం, భాష, యాస, సంస్కృతి, సామాజిక చైతన్యాన్ని తన రచనల ద్వారా చాటి చెప్పిన మహనీయుడు కాళోజి అని అన్నారు. ప్రజా కవి, సామాజిక ఉద్యమకారుడిగా కాళోజి చేసిన సేవలు చిరస్మరణీయమని సామాన్య ప్రజల సమస్యలను తన సమస్యలుగా తన రచనల్లో ప్రతిబింబిస్తూ, ప్రజల పక్షాన నిలబడి వారి హక్కుల కోసం కాళోజి నిరంతరం పోరాడారని తెలిపారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, అసమానతలు, ప్రజల ఇబ్బందులపై తనదైన శైలిలో స్పందిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. తెలంగాణ భాషకు, యాసకు ప్రత్యేకమైన గుర్తింపు, గౌరవం తీసుకురావడంలో కాళోజి నారాయణరావు సాహిత్యం ఎంతో ప్రాధాన్యత కలిగి ఉందని తెలంగాణ మాండలికంలో ఉన్న మాధుర్యాన్ని, ప్రజల భావోద్వేగాలను తన రచనల ద్వారా అందరికీ పరిచయం చేశారని అన్నారు. తెలంగాణ భాష మన అస్తిత్వానికి ప్రతీక తెలంగాణ భాష, యాస కేవలం మాట్లాడే విధానం మాత్రమే కాదని, అది తెలంగాణ ప్రజల జీవన విధానం, సంస్కృతి, సంప్రదాయాలు, ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు. తెలంగాణ భాషలోని ప్రత్యేకతను, మాధుర్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ప్రస్తుత ఆధునిక కాలంలో ఇతర భాషల ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో మన మాతృభాష, తెలంగాణ యాస, సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా యువత కాళోజి సాహిత్యాన్ని చదివి, ఆయన ఆలోచనా విధానాన్ని అర్థం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీఓ హరి సింగ్, సీనియర్ అసిస్టెంట్ రాధా కుమారి, తదితరులు పాల్గొన్నారు.

# భూముల రీ-సర్వే ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి

**ప్రభుత్వ, అటవీ భూముల వివరాలను పక్కాగా నమోదు చేయాలి**

**జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్**



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** నాగర్‌కర్నూల్ జిల్లాలో కొనసాగుతున్న భూముల రీ-సర్వే ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు. బుధవారం అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని చెన్నారం గ్రామంలో కొనసాగుతున్న భూముల రీ-సర్వే ప్రక్రియను గ్రామంలో జరుగుతున్న భూముల రీ-సర్వే పనుల పురోగతిని అచ్చంపేట సబ్ కలెక్టర్ సలోని చాబ్రాతో కలిసి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ పరిశీలించారు. చెన్నారం గ్రామంలో మొత్తం 76 సర్వే నంబర్ల పరిధిలో 847 ఎకరాల 20 గుంటల భూమి ఉన్నట్లు, ఇందులో 147 ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నట్లు ఏడి ల్యాండ్ సర్వే గిరిధర్ కలెక్టర్‌కు వివరించారు. ప్రభుత్వ భూములకు సంబంధించిన రీ-సర్వే ప్రక్రియ ఇప్పటికే పూర్తయిందని, రైతులకు సంబంధించిన భూముల రీ-సర్వే పనులను నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు చేపడుతూ కొనసాగిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ మాట్లాడుతూ....., నాగర్‌కర్నూల్ జిల్లాలోని 20 మండలాల పరిధిలో 70 గ్రామాల్లో కొనసాగుతున్న భూముల రీ-సర్వే పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. రీ-సర్వే ప్రక్రియలో ప్రభుత్వ నిబంధనలు, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని, భూముల వివరాలను క్షేత్రస్థాయిలో పక్కాగా పరిశీలించిన అనంతరం మాత్రమే ఆన్‌లైన్‌లో నమోదు ప్రక్రియ చేపట్టాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములు, అటవీ భూములకు సంబంధించిన వివరాలను ప్రత్యేకంగా పరిశీలించి, భూముల హద్దులు, విస్తీర్ణం, సర్వే నంబర్లు తదితర వివరాలను పక్కాగా నమోదు చేయాలని అధికారులకు సూచించారు. భవిష్యత్తులో ఎలాంటి భూ వివాదాలకు అవకాశం లేకుండా రికార్డులను సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు వివరాలను పరిశీలించి, విద్యార్థులకు అందుతున్న విద్యా బోధనపై ఆరా తీశారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పాఠశాలలో ఉన్న పుస్తకాలను విద్యార్థులకు వినియోగంలోకి ఎందుకు తీసుకురావడం లేదని కలెక్టర్ హెడ్మాస్టర్ ను ప్రశ్నించారు. పుస్తకాలను విద్యార్థులకు అందేలా చర్యలు తీసుకోవాలని పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాల ఆవరణలో జిల్లా కలెక్టర్ మొక్కలు నాటారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా, పచ్చదనంతో ఉంచాలని సూచించారు. గ్రామ పర్యటన సందర్భంగా గ్రామ సర్పంచ్ హేమలత గ్రామంలో నెలకొన్న సీసీ రోడ్లు, డ్రైనేజీ సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను పరిశీలించిన కలెక్టర్, గ్రామపంచాయతీ నిధుల నుంచి అవసరమైన చర్యలు చేపట్టి ప్రజలకు మౌలిక వసతులు మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని, గ్రామస్థుల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడి ల్యాండ్ సర్వే గిరిధర్, తాహసిల్దార్ సైదులు , సంబంధిత అధికారులు, సిబ్బంది, గ్రామ సర్పంచ్ ప్రేమలత , తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల బలోపేతమే లక్ష్యం.. సమన్వయంతో అభివృద్ధి సాధించాలి

**మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలకు ఆర్థిక, పరిపాలనా సహకారం పెంచాలి**

**తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** తెలంగాణ రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలను మరింత బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా స్థానిక సంస్థల సామర్థ్యాన్ని పెంచాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. స్థానిక సంస్థల బలోపేతంపై న్యూఢిల్లీలోని జవహర్ బిజినెస్ భవన్‌లో గల కెపాసిటీ బిల్డింగ్ కమిషన్ కార్యాలయంలో కీలక సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, కమిషన్ సభ్యులు ఆసిఫ్ అలీ, కాకి రంగరాజ్ కెపాసిటీ బిల్డింగ్ కమిషన్ ప్రతినిధులతో సమావేశమై రాష్ట్రంలోని స్థానిక సంస్థల అభివృద్ధి, పరిపాలనా సామర్థ్యం పెంపుపై చర్చించారు. ఈ సందర్భంగా తెలంగాణలోని మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలకు అవసరమైన ఆర్థిక వనరులు సమకూర్చడం, పరిపాలనా సామర్థ్యాన్ని పెంచడం, ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా వ్యవస్థను పటిష్టం చేయడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు ప్రజలకు అత్యంత చేరువగా పనిచేసే కీలక స్థానిక సంస్థలని, వాటికి తగిన ఆర్థిక, పరిపాలనా సహకారం అందిస్తే మరింత సమర్థవంతంగా పనిచేసే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. స్థానిక సంస్థల్లో పనిచేసే సిబ్బంది, ప్రజాప్రతినిధుల సామర్థ్యాన్ని పెంచేందుకు శిక్షణ కార్యక్రమాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, మెరుగైన పరిపాలనా విధానాలు అందుబాటులోకి తీసుకురావడంపైనా సమావేశంలో చర్చించారు. స్థానిక సంస్థలు బలపడితేనే గ్రామాలు, పట్టణాల అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, పౌర సేవలు మెరుగ్గా అందుతాయని ఈ సందర్భంగా ప్రతినిధులు పేర్కొన్నారు. రాష్ట్ర, స్థానిక సంస్థల మధ్య సమన్వయంతో పనిచేయడం ద్వారా అభివృద్ధి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో కెపాసిటీ బిల్డింగ్ కమిషన్ చైర్‌పర్సన్ ఐఏఎస్ రాధా, కమిషన్ సభ్యులు ఆల్కా మిట్టల్, బాల సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.






## కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు

**కాటం వెంకటేశం**

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ సచివాలయం వద్ద కాళోజి జయంతిని పురస్కరించుకొని కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి సర్పంచ్ కాటం వెంకటేశం నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణయ్య, ఉప సర్పంచ్ ఓర్సు సైదులు, వార్డు సభ్యులు జిల్లా ప్రశాంత్, ఏర్పుల మహేశ్వరి, వెంకన్న, ఆనగంటి నరేష్, గంట్ల తిరుమలరెడ్డి, నీలకంఠ నరేష్, గంట్ల పుల్లారెడ్డి, శిర్సు సైదులు, తోటకూరి బాలమల్లు తదితరులు పాల్గొన్నారు.

## స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేతల దిష్టిబొమ్మల దహనం

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని జీహెచ్ఎంసీ బడంగ్ పేట్ సర్కిల్‌లో శాసనసభాపతి (స్పీకర్) గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ ఆందోళనలో భాగంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, తాత మధు, నవీన్ కుమార్ రెడ్డిల దిష్టిబొమ్మలను కాంగ్రెస్ శ్రేణులు దహనం చేశాయి. ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నరసింహారెడ్డి పాల్గొని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అత్యున్నత రాజ్యాంగ పదవిలో ఉన్న శాసనసభాపతిని కించపరిచేలా బీఆర్ఎస్ నేతలు మాట్లాడటం వారి అహంకారానికి, దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో గౌరవప్రదమైన స్థానంలో ఉన్న స్పీకర్‌పై వ్యక్తిగత విమర్శలు చేయడం, అనుచిత వ్యాఖ్యలు చేయడం క్షమించరాని నేరమని, బీఆర్ఎస్ నాయకులు తమ పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు. రాష్ట్రంలో ప్రజాపాలనను ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు ఇలాంటి కుట్రపూరిత ఆరోపణలు, దిగజారుడు ధోరణులకు పాల్పడుతున్నారని కాంగ్రెస్ నాయకులు ధ్వజమెత్తారు. స్పీకర్‌కు బేషరతుగా క్షమాపణ చెప్పే వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు.



# మద్యం డిపోలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**సరఫరా, నిల్వలు.. నకిలీ మద్యం నియంత్రణపై అధికారులను ఆరా తీసిన జిల్లా కలెక్టర్**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజీపేట మండల పరిధిలోని తెలంగాణ స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అధికారిక ఇండియన్ మేడ్ లిక్కర్ డిపోను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ బుధవారం సాయంత్రం సందర్శించి నిలువలను పరిశీలించారు. డిపోలో మద్యం నిల్వలు, సరఫరా విధానం, భద్రతా చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... డిపోకు వివిధ ప్రాంతాల నుంచి మద్యం ఏ విధంగా సరఫరా అవుతోంది, ఇక్కడి నుంచి ఏయే జిల్లాలు, ప్రాంతాలకు మద్యం సరఫరా జరుగుతోంది అనే అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. మద్యం సరఫరా వ్యవస్థలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా నిబంధనల ప్రకారం కార్యకలాపాలు నిర్వహించాలని సూచించారు. అలాగే నకిలీ మద్యం సరఫరాను అరికట్టేందుకు తీసుకుంటున్న చర్యలు ఏమిటని ఎక్సైజ్ అధికారులను కలెక్టర్ ప్రశ్నించారు. నకిలీ మద్యం వల్ల ప్రజల ఆరోగ్యానికి తీవ్ర ప్రమాదం ఏర్పడే అవకాశం ఉన్నందున, అక్రమ మద్యం తయారీ, రవాణా, సరఫరాపై నిరంతరం నిఘా ఉంచాలని ఆదేశించారు. అనుమానాస్పద కదలికలు, అక్రమ సరఫరా గుర్తించిన వెంటనే చట్టపరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. డిపోలోని ప్రస్తుతం ఉన్న మద్యం స్టాక్ పాయింట్, నిల్వల



పరిమాణం, వివిధ రకాల మద్యం నిల్వలు, రోజువారీ సరఫరా వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. స్టాక్ రిజిస్టర్లు, సరఫరా రికార్డులు తదితరాలను సక్రమంగా నిర్వహించాలని, నిల్వలుసరఫరా వివరాల్లో పారదర్శకత పాటించాలని అధికారులకు సూచించారు. డిపోలో మద్యం నిల్వలు భద్రంగా ఉండేలా అవసరమైన భద్రతా ప్రమాణాలను పాటించాలని, అగ్నిప్రమాదాలు తదితర ప్రమాదాల నివారణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. డిపోలో 75 వేల బీర్ కాటన్లు, సుమారు 62 వేల లిక్కర్ కాటన్ల మద్యం అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. నాగర్ కర్నూల్, అచ్చంపేట, కల్వకుర్తి, మహబూబ్ నగర్ షాద్ నగర్ కోస్గి కొడంగల్ ప్రాంతాల మద్యం దుకాణాలకు సరఫరా చేయడం జరుగుతుందని కలెక్టర్కు అధికారులు వివరించారు. జిల్లా కలెక్టర్ వెంట ఎక్సైజ్ సూపరింటెండెంట్ వేణుగోపాల్ రెడ్డి, డిపో మేనేజర్ మల్లికార్జున్, స్టోర్ ఆఫీసర్ మధు, తహసీల్దార్ జయంతి, ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ప్రజల ప్రాణాలను తీస్తున్న అంతమ్మగూడెం, దోతిగూడెం గ్రామాల్లో ఉన్న కెమికల్ పరిశ్రమలను తక్షణం తోలగించాలి

**పరిశ్రమల కాలుష్యం వల్ల నష్టపోయిన రైతంగానికి పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించాలి**

**పరిశ్రమల కాలుష్యంపై స్థానిక ఎమ్మెల్యే అసెంబ్లీలో చర్చించాలి**

**సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి జహంగీర్ డిమాండ్**

**క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:** ప్రజల ప్రాణాలను తీస్తున్న అంతమ్మగూడెం, దోతిగూడెం గ్రామాలలో ఉన్న కెమికల్ పరిశ్రమలను తక్షణం తోలగించాలని రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. బుదవారం సీపీఎం ఆధ్వర్యంలో పోచంపల్లి మండల పరిధిలోని అంతమ్మగూడెం, దోతిగూడెం గ్రామాలలో ఉన్న ప్రమాదకరమైన కెమికల్ పరిశ్రమలను తక్షణమే తోలగించాలని, రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పొద్దంతా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ కెమికల్ పరిశ్రమల వల్ల పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పరిశ్రమల నుంచి వెలబడుతున్న విషపూరిత రసాయనాలు, పొగ మరియు వ్యర్థాల కారణంగా వాయు కాలుష్యం, నీటి కాలుష్యం ఏర్పడి ప్రజల జీవన పరిస్థితులు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. పరిశ్రమల నుండిఋా వాల్యూ 250 నుండి 500 ఉంటేనే ప్రమాదం కానీ ప్రస్తుతం 52 వేలకు వెళ్లిందని, సిఓడి - 0 నుండి 30 ఉంటేనే ఎక్కువ అని ప్రస్తుతం 16 నుండి 17 వేలుకు చేరింది ఆవేదన చెందారు. యుద్ధాలలో వాడే ఫాసిజన్ గ్యాస్ వదులుతున్నారని విమర్శించారు. ఈ కాలుష్యం వల్ల వ్యవసాయ భూములు, పంటలు, భూసారం మరియు సాగునీరు కలుషితమై రైతాంగం తీవ్రంగా నష్ట పోతున్నారని తెలిపారు. పంటలు పండే పరిస్థితి లేదని, పండిన పంటలు కూడా విషంగా మారుతున్నాయని, వ్యవసాయంతో పాటు పశుపోషణ, చేతివృత్తులు మరియు ఇతర వృత్తులపై ఆధారపడి జీవిస్తున్న వృత్తిదారులు కూడా జీవనోపాధి కోల్పోతున్నారని తెలిపారు. ముఖ్యంగా పరిశ్రమల కాలుష్యం కారణంగా ప్రజల ఆరోగ్యం పెద్ద ఎత్తున దెబ్బతిని క్యాన్సర్, చర్మవ్యాధులు, కిడ్నీ సమస్యలతో పాటు అనేక రకాలైన ఆరోగ్య సమస్యలు గ్రామస్తులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కెమికల్ పరిశ్రమలను తక్షణము గ్రామాల నుండి తొలగించి ప్రజల ప్రాణాలను కాపాడి నష్టపోయిన రైతాంగానికి తగిన నష్టపరిహారం అందించి గ్రామంలో హెల్త్ ఎమర్జెన్సీ ని ప్రకటించి ఇంటింటికి సర్వే చేసి




సరైన వైద్యం కల్పించాలని, పరిశ్రమల పొల్యూషన్ మీద స్థానిక శాసనసభ్యులు అసెంబ్లీలో చర్చించాలని జహంగీర్ డిమాండ్ చేశారు. సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు మాట్లాడుతు కెమికల్ పరిశ్రమల వల్ల నష్టపోతున్న ప్రజలను, రైతులను అన్ని విధాల ఆదుకోవాలని, కెమికల్ పరిశ్రమలను తక్షణమే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన రైతాంగానికి పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించాలని, భూసారం తాగునీరు మరియు ఇతర ఆస్తులకు జరిగిన నష్టాన్ని శాస్త్రీయంగా అంచన వేసి న్యాయమైన పరిహారం అందించాలని, పొల్యూషన్ మరియు రైతుల నష్టాన్ని అంచనా వేయడం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీలో గ్రామ రైతులను, ప్రజలకు అవకాశం కల్పించాలని కోరారు. విచారణ పారదర్శకంగా నిర్వహించి ప్రజల అభిప్రాయాలు నమోదు చేయాలని, పరిశ్రమల వల్ల నష్టపోతున్న రైతాంగాన్ని గుర్తించడం కోసం తిరిగి రీసర్వె నిర్వహించాలని, కాలుష్యం ప్రభావితమైన భూములు, పంటలు నీటి వనరులు మరియు జీవనోపాధి నష్టాలను సమగ్రంగా నమోదు చేసి కాలుష్యకార రసాయన సంస్థలపై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని లేకపోతే ప్రజా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని పరిశ్రమలు పడే వరకు పోరాటానికి కొనసాగిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం జిల్లా అదన కలెక్టర్ కి బాధితులతో కలిసి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఎం పోచంపల్లి మండల మాజీ కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి, మండల కార్యదర్శివర్గ సభ్యులు ప్రసాదం విష్ణు, మంచాల మధు ఆయా గ్రామాల ప్రజలు, రైతులు దామోదర్ రెడ్డి, రాంరెడ్డి, నరేందర్ రెడ్డి, మహేష్, లింగయ్య, నరసింహ, బాల్ రెడ్డి, శ్రీశైలం, రంగారెడ్డి, అంజయ్య, నరసింహ, ప్రభ, ధనలక్ష్మి, రేణుక, జంగమ్మ, అమృత, రాములమ్మ, బుచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**జంక్‌ఫుడ్, అధిక చక్కెరకు దూరంగా ఉండాలి : డా.మధుకుమార్**






**రామకృష్ణాపూర్: సెప్టెంబర్ 9 (క్రైమ్ మిర్రర్):** ఆరోగ్యకరమైన జీవన విధానానికి సమతుల్యమైన, పోషక విలువలు కలిగిన ఆహారం ఎంతో అవసరమని ఏరియా హాస్పిటల్ డీవైసీఎంవో డా. ఎం. మధుకుమార్ తెలిపారు. బుధవారం ఏరియా హాస్పిటల్‌లో ఆయన ఆధ్వర్యంలో పోషకాహారం, ఆరోగ్య పరిరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డా. మధుకుమార్ మాట్లాడుతూ.. మధుమేహం ఉన్నవారు ఆహార నియమాలను తప్పనిసరిగా పాటించాలని, చక్కెరలు, అధిక కార్బోహైడ్రేట్లు ఉన్న ఆహార పదార్థాలను నియంత్రించాలని సూచించారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులు వైద్యులు, డైటీషియన్ల సూచనల మేరకు ఆహారం తీసుకోవాలని, ఉప్పు, ప్రోటీన్, ద్రవాల వినియోగాన్ని ఆరోగ్య పరిస్థితికి అనుగుణంగా పరిమితం చేసుకోవాలని తెలిపారు. శారీరక ఆరోగ్యంతోపాటు మానసిక ఆరోగ్యానికీ ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు. ఒత్తిడి, ఆందోళనలకు దూరంగా ఉంటూ ప్రశాంతమైన ఆలోచనా విధానాన్ని అలవర్చుకోవాలన్నారు. జంక్‌ఫుడ్, ఫాస్ట్‌ఫుడ్, కూల్‌డ్రింక్స్ వంటివాటిని నివారించకపోతే మధుమేహం, ఊబకాయం, రక్తపోటు వంటి సమస్యలు వస్తాయని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లతోపాటు క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పీఓ మదార్ సాహెబ్, మాట్రాన్ టి.వి. విజయలక్ష్మి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, పారామెడికల్ సిబ్బంది, యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** అల్మాస్గూడ 57వ డివిజన్‌లోని కోమటికుంట నుండి హైమాత టెంపుల్ వరకు 30 లక్షల వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్డు పనులకు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి శంకుస్థాపన చేశారు. ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించడంతో పాటు, కాలనీవాసుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా రోడ్డు అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు సప్ప వెంకటరెడ్డి, ఏనుగు రాంరెడ్డి, రామిరెడ్డి, శేఖర్ రెడ్డి, ముత్యాల కృష్ణ, రామిడి తుఫాన్ రెడ్డి, కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీరామ్ రెడ్డి, బొజ్జ రవీందర్ రెడ్డి, రవి తదితర నాయకులు, కాలనీవాసులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.



# విద్యార్థుల సామర్థ్యాలే విద్యా ప్రమాణాలకు కొలమానం: డిఈఓ రమేష్ కుమార్

**చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి**

**స్పాట్ అసెస్‌మెంట్‌తో అభ్యసనా సామర్థ్యాల పరిశీలించిన డిఈఓ**



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (నాగర్ కర్నూల్):** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని సంజయ్‌నగర్, ఉయ్యాలవాడ ప్రాథమికోన్నత పాఠశాలలను జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్‌కుమార్ బుధవారం తనిఖీ చేశారు. పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు శాతాన్ని పరిశీలించడంతో పాటు విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను స్వయంగా పరీక్షించారు. విద్యార్థులతో మమేకమై గణితం, ఇతర సబ్జెక్టులకు సంబంధించిన ప్రశ్నలు అడిగి వారి అవగాహన స్థాయిని తెలుసుకున్నారు. స్పాట్ అసెస్‌మెంట్ ద్వారా విద్యార్థుల సామర్థ్యాలను అంచనా వేసి, సంబంధిత వివరాలను తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ యాప్‌లో ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. ఈ సందర్భంగా డీఈఓ రమేష్‌కుమార్ మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి తరగతికి అనుగుణంగా నిర్దేశించిన విద్యా సామర్థ్యాలను సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. విద్యార్థులు పాఠ్యాంశాలను కేవలం కంఠస్థం చేయకుండా, వాటిని అర్థం చేసుకుని ఆచరణలో పెట్టే విధంగా ఉపాధ్యాయుల బోధన సాగాలన్నారు. గణితంలో ప్రాథమిక అంశాలపై విద్యార్థులకు పట్టు కల్పించాలని, సమస్యలను స్వయంగా పరిష్కరించే సామర్థ్యాన్ని పెంపొందించాలని సూచించారు. చదవడం, రాయడం, అర్థం చేసుకోవడం, విషయాన్ని సొంత మాటల్లో వివరించడం వంటి ప్రాథమిక సామర్థ్యాలపై కూడా ఉపాధ్యాయులు నిరంతరం దృష్టి పెట్టాలన్నారు. ఎవరైనా విద్యార్థి ఏదైనా అంశంలో వెనుకబడినట్లు గుర్తిస్తే, విద్యార్థి స్థాయికి అనుగుణంగా ప్రత్యేక బోధన అందించాలని తెలిపారు. ఒకసారి పరీక్షించి వదిలేయకుండా, తిరిగి అంచనా వేసి విద్యార్థుల్లో వచ్చిన పురోగతిని గుర్తించాలని సూచించారు. తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ యాప్‌లో విద్యార్థుల సామర్థ్యాలు, పాఠశాల సందర్శన తదితర వివరాలను వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా నమోదు చేయాలని డీఈఓ సూచించారు. స్పాట్ అసెస్‌మెంట్ ద్వారా విద్యార్థుల వాస్తవ అభ్యసనా స్థాయిని తెలుసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంచేందుకు ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని డీఈఓ రమేష్‌కుమార్ సూచించారు. డీఈఓ వెంట ఇన్చార్జి జి సి డి ఓ నిర్మల, ఇంచార్జీ డిస్ట్రిక్ సైన్స్ ఆఫీసర్ డిఎస్ఓ శైలజ, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# నాగర్‌కర్నూల్ జిల్లా అథ్లెటిక్స్ సెలక్షన్స్‌కు సర్వం సిద్ధం



**సెప్టెంబర్ 12న కల్వకుర్తిలో జిల్లా స్థాయి ఎంపికలు.. ప్రతిభ చాటేందుకు యువ అథ్లెట్లకు గొప్ప అవకాశం**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, వరంగల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ నిర్వహణలో ఈ నెల 26, 27 తేదీల్లో హనుమకొండలోని జేఎన్ స్టేడియంలో జరగనున్న 12వ తెలంగాణ రాష్ట్ర జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్--2026 కోసం నాగర్‌కర్నూల్ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ సెలక్షన్స్‌ను సెప్టెంబర్ 12న కల్వకుర్తిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఎం. విజేందర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు తెలిపారు. ఈ ఎంపికల్లో అండర్-14, అండర్-16, అండర్-18, అండర్-20 బాలబాలికలతో పాటు మెన్, ఉమెన్ విభాగాలకు చెందిన అథ్లెట్లు పాల్గొనవచ్చని తెలిపారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా ప్రతిభావంతులైన అథ్లెట్లను గుర్తించి ఖేలో ఇండియా యూత్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌కు అర్హత కలిగిన అండర్-18 క్రీడాకారులను ఎంపిక చేసే ప్రక్రియలో భాగంగానూ ఈ సెలక్షన్స్ నిర్వహిస్తున్నట్లు డాక్టర్ సోలపోగుల స్వాములు తెలిపారు.

**వయో విభాగాలు....**

అండర్-14 బాలబాలికలు: 28-10-2012 నుంచి 27-10-2014 మధ్య జన్మించిన వారు. అండర్-16 బాలబాలికలు: 28-10-2010 నుంచి 27-10-2012 మధ్య జన్మించిన వారు. అండర్-18 బాలబాలికలు: 28-10-2008 నుంచి 27-10-2010 మధ్య జన్మించిన వారు. అండర్-20 బాలబాలికలు: 28-10-2006 నుంచి 27-10-2008 మధ్య జన్మించిన వారు. మెన్ అండ్ ఉమెన్: 27-09-2026 నాటికి 20 సంవత్సరాలు పూర్తైన లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వారు. జనన ధృవీకరణ తప్పనిసరి.... సెలక్షన్స్‌కు హాజరయ్యే క్రీడాకారులు జనన ధృవీకరణ పత్రాన్ని తప్పనిసరిగా తీసుకురావాలని నిర్వాహకులు సూచించారు. తహసీల్దార్ లేదా గ్రామపంచాయతీ కార్యదర్శి జారీ చేసిన జనన ధృవీకరణ పత్రంతో పాటు పదవ తరగతి మెమో మాత్రమే వయస్సు ధృవీకరణకు చెల్లుబాటు అవుతాయని స్పష్టం చేశారు. ఆధార్ కార్డు, పాఠశాల బోనఫైడ్ సర్టిఫికెట్లను వయస్సు ధృవీకరణకు పరిగణనలోకి తీసుకోబోమని తెలిపారు. జిల్లాలోని అథ్లెటిక్స్‌పై ఆసక్తి ఉన్న అర్హత కలిగిన క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సెప్టెంబర్ 12న కల్వకుర్తిలో జరిగే జిల్లా స్థాయి సెలక్షన్స్‌కు పెద్ద సంఖ్యలో హాజరై తమ ప్రతిభను చాటుకోవాలని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు పిలుపునిచ్చారు.

# రేవంత్ రెడ్డిది హిట్లర్ తరహా నియంతృత్వ పాలన

- ముఖ్యమంత్రిని తక్షణమే భర్తరఫ్ చేయాలి
- అడుగడుగున ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతారనే భయంతోనే బిఆర్ఎస్ పార్టీ శాసనసభ్యులను సభ నుంచి సస్పెండ్ చేయడం అప్రజాస్వామికం
- ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ప్రభుత్వాన్ని బిఆర్ఎస్ పార్టీ ఎండగడుతూనే ఉంటుంది
- కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



**కోదాడ సెప్టెంబర్ 09 ( క్రైమ్ మిర్రర్ ):** కోదాడ పట్టణంలోని మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ తీరుపై ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు ఈ నెల 2వ తేదీ నుంచి 8వ తేదీ వరకు ప్రజా సమస్యలపై (రైతులు, విద్యార్థులు, పారిశుద్ధ్యం తదితర అంశాలు) చేపట్టిన నిరసన కార్యక్రమాలను విజయవంతం చేసిన కోదాడ నియోజకవర్గ ప్రజలకు, పత్రికా విలేకరులకు, బీఆర్ఎస్ శ్రేణులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుసరిస్తున్న తీరును ఎండగడుతూ శ్రీ మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ.. ప్రతిపక్షం హోదాలో అసెంబ్లీలో ప్రజా సమస్యలపై నిలదీస్తుంటే, సమాధానం చెప్పలేక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బూతులు మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుడి చావును కోరుకునే స్థాయికి దిగజారారు. అసెంబ్లీ మొదటి రోజు ప్రతిపక్ష సభ్యులను అడ్డుకునే ప్రయత్నం చేశారు. సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, కోవా లక్ష్మి లాంటి సీనియర్ మహిళా శాసనసభ్యులపై అమానుషంగా ప్రవర్తించారు. కౌరవ సభను తలపించేలా, దుశ్శాసన పర్వాన్ని గుర్తుకు తెచ్చేలా దాడి జరిగినా ముఖ్యమంత్రి కనీసం విచారం వ్యక్తం చేయకపోవడం దారుణం. అసెంబ్లీ రెండో రోజున, ముఖ్యమంత్రే స్వయంగా కాంగ్రెస్ సభ్యులను రెచ్చగొట్టి, తెలంగాణ జాతిపిత కేసీఆర్ ఫామ్ హౌస్ పైకి దాడికి ఉసిగొల్పారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలకు పోలీసు ఎస్కార్ట్ ఇచ్చి మరీ దాడులకు పంపించడం రాష్ట్రంలో నెలకొన్న దౌర్భాగ్య పరిస్థితికి అద్దం పడుతోంది. మూడో రోజున ప్రభుత్వ వైఫల్యాలపై ప్రతిపక్ష సభ్యులు నిలదీస్తుంటే, సమాధానం చెప్పలేక మూకుమ్మడిగా సస్పెండ్ చేశారు. సభకు రాని కేటీఆర్ , మల్లారెడ్డి లాంటి వారిని కూడా సస్పెండ్ చేయడం వారి అజ్ఞానానికి, నియంతృత్వానికి నిదర్శనం అని, రాష్ట్రంలో ప్రస్తుతం హిట్లర్ తరహా నియంతృత్వ పాలన సాగుతోంది. ప్రశ్నించే వారి గొంతు నొక్కుతున్నారు. అసెంబ్లీ గేట్ల వద్దే ప్రతిపక్ష సభ్యుల గొంతులు నొక్కే ప్రయత్నం చేశారు. మహబూబాబాద్‌లో ధర్నా చేస్తున్న ఒక పాలిటెక్నిక్ విద్యార్థి గొంతును పోలీస్ ఇన్స్పెక్టర్ నొక్కిన ఘటన ఈ ప్రభుత్వ అరాచకాలకు పరాకాష్ట. విద్యార్థులకు స్కాలర్షిప్పులు, ఉద్యోగులకు జీతాలు లేవు. వ్యవసాయ, నిర్మాణ రంగాలు కుదేలయ్యాయి. రైతుల నెత్తిన భారం మోపేలా తీసుకొచ్చిన 22వ జీవో పై, కరెంటు, సాగునీటి సమస్యలపై అసెంబ్లీలో చర్చ జరగకుండా ఉండేందుకే బీఆర్ఎస్ సభ్యులను గెంటివేశారు. హింసను ప్రేరేపిస్తూ, దాడులను ప్రోత్సహిస్తూ హోంమంత్రిగా, ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి పూర్తిగా విఫలమయ్యారు. కాబట్టి ఆయన ఆ పదవిలో కొనసాగే నైతిక హక్కు కోల్పోయారు. రాష్ట్రంలో జరుగుతున్న ఈ అరాచక పాలనను, అణచివేతను వివరిస్తూ ఇప్పటికే బీఆర్ఎస్ సభ్యులు గవర్నర్ కలిసి ఫిర్యాదు చేశారని ఆయన గుర్తు చేశారు. రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ, హింసాత్మక ఘటనలకు ఊతం ఇస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తక్షణమే గవర్నర్ భర్తరఫ్ చేయాలని, మహిళా ఎమ్మెల్యేల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బొల్లం మల్లయ్య యాదవ్ డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి దాడులు పునరావృతమైతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు.

# కించపరిచేలా మాట్లాడటం బీఆర్ఎస్ సంస్కృతికి నిదర్శనం : చిగిరింత పారిజాత నర్సింహా రెడ్డి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన నీచమైన, అసభ్యకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన మాజీ మేయర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహా రెడ్డి. ?అందరితో సౌమ్యంగా, గౌరవంగా వ్యవహరించే స్పీకర్ని, వారి తల్లిని కూడా కించపరిచేలా మాట్లాడటం బిఆర్ఎస్ సంస్కృతికి నిదర్శనమనీ, ఇది కేవలం వ్యక్తిగత దూషణ కాదు, దళితులపై ఉన్న కుల అహంకారానికి నిదర్శనమని, ?దళితులంటే కెసిఆర్ కుటుంబానికి మొదటి నుండి చిన్నచూపేనని, దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని మోసం చేశారు, దళితుడిని డిప్యూటీ సీఎం చేసి అవమానించి తొలగించారు. నేడు దళితుడైన స్పీకర్ ఉన్నత పీఠంపై ఉంటే ఓర్వలేక ఇలాంటి దాడులకు దిగుతున్నారనీ, తాతా మధుపై వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి ఎమ్మెల్సీ సభ్యత్వాన్ని తక్షణమే రద్దు చేయాలని, ?స్పీకర్ ని దూషించినా కెసిఆర్, కేటీఆర్ క్షమాపణ చెప్పకపోవడం వారి అహంకారానికి నిదర్శనం. దళిత ద్రోహి బిఆర్ఎస్ పార్టీని దళిత సమాజం ఎప్పుడో దూరం పెట్టిందని చిగిరింత పారిజాత నర్సింహా రెడ్డి తెలిపారు.

# యువత ఆలోచనలకు ప్రోత్సాహం.. ఆమనగల్లులో కార్తికేయ డయాగ్నొస్టిక్ సెంటర్ ప్రారంభం

**వైద్య సేవలు ప్రజలకు మరింత చేరువ కావాలి: ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



**రంగారెడ్డి జిల్లా :** ఆమనగల్లు మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన కార్తికేయ డయాగ్నొస్టిక్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై డయాగ్నొస్టిక్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ ట్రిబ్యునల్ చైర్మన్ సూదిని రామిరెడ్డి, రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ బాలాజీ సింగ్ పాల్గొని నిర్వాహకులైన మాడుగుల మాజీ ఎంపీపీ జంగయ్య కుమారుడు అన్నేపాక శేఖర్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ.. యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడటమే కాకుండా, స్వయం ఉపాధి, సేవా రంగాల్లో కొత్త అవకాశాలను సృష్టించే దిశగా ముందుకు రావడం అభినందనీయమన్నారు. యువత ఆలోచనలు, వ్యాపార దృక్పథాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఆమనగల్లు వంటి పట్టణాల్లో నూతనంగా వైద్య సేవా కేంద్రాలు ఏర్పాటు చేయడం వల్ల ఒకవైపు ప్రజలకు మెరుగైన వైద్య పరీక్షలు స్థానికంగానే అందుబాటులోకి వస్తాయని, మరోవైపు యువతకు ఉపాధి అవకాశాలు, వైద్య రంగంలో కొత్త అవకాశాలు ఏర్పడతాయని ఎమ్మెల్యే అన్నారు. స్థానిక అవసరాలను గుర్తించి ప్రజలకు ఉపయోగపడే విధంగా సేవా సంస్థలను నెలకొల్పే యువతను అన్ని విధాలుగా ప్రోత్సహించాలని సూచించారు. అదేవిధంగా డయాగ్నొస్టిక్ సెంటర్‌కు వచ్చే ప్రతి ఒక్కరిని మర్యాదగా పలకరిస్తూ, ఆప్యాయంగా సేవలు అందించాలని నిర్వాహకులకు సూచించారు. వైద్య పరీక్షల రిపోర్టులు నిర్ణీత సమయంలో అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పరీక్షల ధరలను నిర్ణయించాలని ఎమ్మెల్యే సూచించారు. నాణ్యమైన వైద్య సేవలు, ఆధునిక పరీక్షా సదుపాయాలు అందుబాటులోకి రావడం వల్ల ఆమనగల్లు పరిసర ప్రాంతాల ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు విస్తరించడంతో ప్రజలు చిన్నచిన్న పరీక్షల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుందని అన్నారు. ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో యువత ముందుకు వస్తే వారికి ప్రజల ఆదరణతో పాటు మంచి భవిష్యత్ ఉంటుందని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. కార్తికేయ డయాగ్నొస్టిక్ సెంటర్ ప్రజలకు నమ్మకమైన వైద్య పరీక్షల కేంద్రంగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, పీఏసీఎస్ చైర్మన్ గంప వెంకటేష్, మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, టౌన్ అధ్యక్షులు శివలింగం, నాయకులు గుర్రం కేశవులు, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీకాంత్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ విగ్రహాల ఏర్పాటుకు ఆన్లైన్ నమోదు చేసుకోవాలి

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా నిర్వహించాలని ఎస్సై నాగరాజు కోరారు.బుధవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో రెవెన్యూ, విద్యుత్, ఇరిగేషన్ శాఖల అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు, గణేష్ ఉత్సవ నిర్వాహకులు, సర్పంచ్ లతో గణేష్ ఉత్సవ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ విగ్రహాల ఏర్పాటుకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, ఊరేగింపు రూట్ మ్యాప్‌ల తయారీ సమర్పణ, ట్రాఫిక్ నిర్వహణ, శాంతిభద్రతల పరిరక్షణ తదితర అంశాలపై సూచించారు. గణేష్ ఉత్సవ ఊరేగింపుల సమయంలో డీజే సౌండ్ సిస్టమ్‌లకు అనుమతి లేదని స్పష్టంగా చేశారు. జరిగింది. నిబంధనలను నిర్వాహకులు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్, సురకంటి లావణ్య మధుసూదన్ రెడ్డి,గాడ్దుల లింగరాజు,కందాళ శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

